ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి డిఎంహెచ్‌వో

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాత జగదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అటెండెన్సిజిస్టర్ప రిశీలించడం తోపాటు, ఎఫ్ఆర్ఎస్పరిశీలించడంతోపాటు, కమ్యూనికేబుల్ డిసీజెస్, నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్, స్కూల్ హెల్త్, రొటీన్ ఇమ్యునైజేషన్ తోపాటు అన్ని జాతీయ కార్యక్రమాల ప్రోగ్రెస్ మెరుగు అయ్యేటట్లు చూడాలని సూచించారు, జాతీయ కార్యక్రమాలపై మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ బ్రహ్మేశ్వర్ నాయుడు, డాక్టర్ కిషోర్ కుమార్ల తో చర్చించడం జరిగింది, హైరిస్ ఏరియాలు ప్రత్యేకించి ఇటుకరాయ బట్టీలు, చేపల చెరువులు, చేపలు రొయ్యలు సంబంధిత ఇండస్ట్రీస్ ఎక్కువగా ఉన్నందున సంబంధిత పరిసరాల్లో పిల్లలకు టీకాలు మిస్ కాకుండా చూడాలన్నారు. జగదేవిపేట పిహెచ్సి గ్రామ నడిబొడ్డున ఉన్నందున గ్రామ ప్రజలకు మంచిగా ఆరోగ్య సేవలు అందేవిధంగా చూడాలని, హాస్పిటల్లో కాన్పులు జరిగేటట్లు చూడాలి అని, స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా హాస్పిటల్ పరిసరాల్లో చెత్తాచెదారాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్ రావు హెల్త్ సూపర్వైజర్ సతీష్ బాబు, సీసీ మురళీకృష్ణ, ఫార్మసీ ఆఫీసర్ చంద్రశేఖర్, హెల్త్ అసిస్టెంట్ మాధవ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

గురువారం 13 ఫిబ్రవరి, 2025. 4 పేజీలు

రక్తదానం ఒక సామాజిక బాధ్యత

- జిల్లా ప్రజా రవాణాధికారి మురళీబాబు

విశాలాంధ్ర- కావలి :స్వచ్ఛంద రక్తదానం ఒక సామాజిక భాద్యత అని జిల్లా ప్రజా రవాణాధికారి మురళీబాబు పేర్కొన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా బుధవారం ఎపియస్ ఆర్టీసీ, కావలి డిపో గ్యారేజ్ ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా ప్రజా రవాణాధికారి (రీజియన్ మేనేజర్) మురళీబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా మంగళవారం నెల్లూరు, కందుకూరు లలో రక్తదాన శిబిరాలు నిర్వహించామని, కార్మికులు అధిక సంఖ్యలో ముందుకు వచ్చి రక్తదానం చేసారని అన్నారు. ఐతే కావలిలో నిర్వహించిన శిబిరంలో కార్మికులు తమ కుటుంబసభ్యులతో సహా పాల్గొని, పండుగ వాతావరణంలో రక్తదానం చేయడం విశేషమని అన్నారు. రక్తదానం ఒక సామాజిక భాద్యత అని, తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాద భాదితులకు ప్రాణదానమని అయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా కావలి డిపోలో అధిక సార్లు రక్తదానం చేసిన పేరం సుబ్బారావు, కె రవికుమార్, శ్రీనివాసులు రెడ్డి మరియు ఈరోజు జరిగిన శిబిరంలో 16వ సారి రక్తదానం చేసిన ఆర్టీసీ ఉద్యోగి కుమారుడు డాకారపు నచికేత్ లను మురళీబాబు అభినందించారు. ఈ శిబిరంలో దాదాపు 100 మంది రక్తదానం చేశారు. డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) మారంరెడ్డి కల్పనా రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) ఖాజామొహిద్దీన్, ట్రాఫిక్ సూపరింటెండెంట్ యం రామకృష్ణ, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి రవిప్రకాష్, ఉద్యోగసంఘ నాయకులు టి రఘునాథరెడ్డి, పి చెంచురామయ్య, వెంకటేశ్వర్లు, విజయం బాబు, కె వి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన

ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే జిల్లా అధికారులు

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 15వ తేదీన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగముగా ముందుగా ఆర్డీఓ ఆఫీస్ లో కలెక్టర్ ఓ ఆనంద్ మరియు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ అధికారులతో సమావేశం నిర్వహించారు.అనంతరం టి ఆర్ ఆర్ కాలేజీ లోని హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాటులో భాగంగా పట్టణంలోని టిట్కో ఇళ్ల సముదాయ ప్రాంతాన్ని మరియు వాసవి నగర్ ప్రాంతాలను పరిశీలిం చారు..పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు ఏఎంసీ ఆవరణంలో కలెక్టర్ మరియు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఎస్పీ కృష్ణ కాంత్ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సంపత్ కుమార్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండి అనిల్ కుమార్, సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సూర్య తేజ, మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ మరియు అధికారులు సభా వేదిక, పార్కింగ్ స్థలం, పోలీస్ భద్రత పలు అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. దూబగుంట వద్ద గల వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రాంతాన్ని కూడా పరిశీలించారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే అనూష, డి.ఎస్.పి బాలసుబ్రమణ్యం, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

కౌలు రైతులకు సమగ్ర చట్టం తేవాలి: ఏపి రైతు సంఘం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : కావలి కౌలు రైతుల రక్షణ సంక్షేమం కోసంనూతన సమగ్రమైన కౌలు చట్టం తేవాలని ఏపి రాష్ట్ర కౌలు రైతుల సంఘం పిలుపు మేరకు కావలి తహసీల్దారుకు వినతి పత్రం సమర్పించిన ఏపి రైతు సంఘం జిల్లా నాయకులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు .ఈ సందర్భంగా బలిజేపల్లి మాట్లాడుతూ గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి భూయాజమానితో ప్రమేయం లేకుండనే వాస్తవ సాగుదారులకు గుర్తించి కౌలు గుర్తింపు కార్డులు జారీ చేయాలని రిజర్వ్ బ్యాంక్ అదేశాల ప్రకారం రెండు లక్షల వరకు హామిలేని పంట రుణాలు మంజురు చేయాలని కౌలు మిత్ర గ్రుపును ఏర్పాటు చేసి వడ్డీ రాయితీ పంట రుణాలు అందించాలని భూమిలేని కౌలు రైతులందరికి అన్నదాత సుఖిభవ పథకం క్రింద 20 వేలు పెట్టుబడి సాయం అందించాలని పంటలకు భీమా పథకాన్ని వర్తింపజేసి ప్రీమియం మొత్తాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే చెల్లించాలి ప్రకృతి విపత్తులు చిడపీడలతో పంటలు దెబ్బతిన్న సందర్భంలో బీమా పరిహారాలు ఇన్ పుట్ సబ్సీడిలు కౌలు రైతులకు అందించాలన్నారు. వ్యవసాయ రంగంలో చోటు చేసుకున్న మార్పులతో కౌలు రైతులు గణనీయమైన సంఖ్యలో పంటలు పండిస్తున్నారు. రాష్ట్రంలో వ్యవసాయమంటే కౌలు వ్యవసాయమని అనేది స్పష్టమౌతుందన్నారు ఏపి పంటల సాగుహక్కుల చట్టం 2019లో నిబంధనలు ఉండడంతో భూయాజమానులుఎవరు సంతకం పెట్టడానికి మందుకు రావటం లేదని? కౌలు రైతులు గుర్తింపు కార్డులు పోందలేకపోతున్నరని కొంతమంది భూ యాజమానులు తమ కుటుంబ సభ్యలకి చెప్పుచేతుల్లో ఉన్న వారికి బీనామీలకు గుర్తింపు కార్డులు ఇప్పించుకుంటున్నరని ఇలాంటి పరిస్థితిల్లో వడ్డీ వ్యాపారుల కనుసన్నల్లో కౌలు సేద్యం కొనసాగుతోందని పంటలకు మద్దతు ధర దక్కకపోవడంతో సాగుదాలు పెరిగి అప్పుల్లో కురుకుపోతున్నారు వ్యవసాయ సంక్షోభం నుంచి కౌలు రైతులకు రక్షించాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు కౌలు రైతులకు సమగ్రమైన చట్టం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ?అద్యక్షులు దమ్ము దర్గాబాబు సిపిఐ నియెజక వర్గ కార్యదర్శి కె నాగరాజు రైతులు తదితరులు పాల్గొన్నారు .

మద్రాస్ ఐఐటితో ఎస్ఈఐఎల్ ఎనర్జీ భాగస్వామ్యం

విశాలాంధ్ర-ముత్తుకూరు: విప్లవాత్మక కార్బన్ క్యాప్చర్ టెక్నాలజీ అభివృద్ధికి ఐఐటి - మద్రాస్ తో ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ భాగస్వామ్యం చేసుకోవడం జరిగిందని సంస్థ ప్రతినిధులు సీఈవో రాఘవ్ త్రివేది బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ చర్యలో భాగంగఎస్. ఈ.ఐ.ఎల్. ఎనర్జీ కీలక ముందడుగు వేయడం జరిగిందన్నారు. విప్లవాత్మక పరిశోధన కోసం రూ. 71 లక్షల సి ఎస్ ఆర్ నిధుల కేటాయింపు చేస్తున్నామన్నారు. భారతదేశంలో అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారులలో (ఐ పి పి) ఒకటైన ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్ పర్యావరణ పరిరక్షణ చర్యలో భాగంగా ఒక కీలక ముందడుగు వేసింది అన్నారు. ఒక సంచలనాత్మక కార్బన్ (సి ఓ. 2) క్యాప్చర్ టెక్నాలజీని (బొగ్గు పులుసు వాయువును సంగ్రహించే సాంకేతికత) అభివృద్ధి చేయడానికి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐ ఐ టి) మద్రాస్ తో చేతులు కలపడం జరిగిందన్నారు.ఈ వినూత్న ప్రాజెక్ట్ . కార్బన్ క్యాప్చర్ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచే పేటెంట్ మద్రాస్ ఐ ఐ టి కి కలిగిన కీమోజెల్అనే నానోపార్టికల్-ఆధారిత ద్రావకాన్ని ఇప్పటికే సృష్టించిందన్నారు. ఇప్పుడు క్షేత్ర స్థాయిలో కీమోజెల్ పనితీరును పరీక్షించెందుకు ఒక పైలట్ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టామన్నారు. ఈ విప్లవాత్మక పరిశోధనకు మద్దతుగా సెయిల్ తన కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా రూ. 71 లక్షల నిధులు సమకూర్చుతోందని తెలిపారు.ఈ ప్రాజెక్ట్‌లో ఐ ఐ టి-మద్రాస్‌తో భాగస్వామి కావడం మాకు గర్వకారణ మన్నారు. ఈ భాగస్వామ్యానికి పారిశ్రామిక కార్బన్ క్యాప్చర్ ప్రక్రియలను మార్చగల సామర్థ్యం ఉందన్నారు. ఐఐటి మద్రాస్ నకు చెందిన ప్రొఫెసర్ జితేంద్ర సాంగ్వాయి నేతృత్వంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్ ఇంజినీరింగ్ బృందం, అతని రీసెర్చ్ స్కాలర్ యోగేంద్ర కుమార్‌తో కలిసి కార్బన్ క్యాప్చర్ కోసం కొత్త పద్ధతులను అభివృద్ధి చేయడానికి సెయిల్ తో భాగస్వామ్యం కలిగి ఉంది. బొగ్గు ఆధారిత పవర్ ప్లాంట్ చిమ్నీల నుండి వెలువడే బొగ్గు పులుసు వాయువును సంగ్రహించుట సులభతరం చేయడానికి ప్రొఫెసర్ సాంగ్వై ఒక పైలట్ ప్లాంట్ ఏర్పాటు చేశారన్నారు.సాంగ్వాయి ప్రకారం%రా% నెట్ జీరో పరివర్తనను సాధించడానికి పారిశ్రామిక సమూహాలను డీకార్బనైజ్ చేయడం చాలా కీలకం. పెద్ద-స్థాయి, పరిశ్రమ-ఆధారిత కార్బన్ క్యాప్చర్ మరియు సీక్వెస్ట్రేషన్ టెక్నాలజీ లేకుండా దీనిని సాధించలేమన్నారు. ఈ పైలట్ ప్రాజెక్ట్ ద్వారా... వాస్తవిక పారిశ్రామిక పరిస్థితులలో స్థాపించబడిన ప్రమాణాలకు అనుగుణంగా కీమోజెల్ సాంకేతికత యొక్క పనితీరును అధ్యయనం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని యోగేంద్ర కుమార్ తెలిపారు. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడానికి, వాతావరణ మార్పుల కట్టడికి ప్రపంచ ప్రయత్నంలో కీలకమైన, మరింత సమర్థవంతమైన కార్బన్ క్యాప్చర్ టెక్నాలజీల అభివృద్ధికి ఈ పరిశోధనలో పురోగతి గణనీయమైన ప్రభావం చూపిందన్నారు. స్థిరమైన భవిష్యత్తుకు మద్దతుగా ఈ సాంకేతికతను మరింత అభివృద్ధి చేయడానికి, అమలు చేయడానికి సెయిల్ ఎనర్జీ, ఐ ఐ టి మద్రాస్ కట్టుబడి ఉన్నాయని తెలిపారు.

విద్యార్థులపై బ్లేడు దాడి

విశాలాంధ్ర-ఉదయగిరి: స్థానిక పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థి తోటి విద్యార్థులపై బ్లేడుతో దాడి చేసినాడు బుధవారం వివరాలు మేరకు పాఠశాల లో 9వ తరగతి గదిలో ఉపాధ్యాయుడు విద్యార్థుల హాజరు తీసుకున్న తర్వాత బెంచి పై తలెత్తిన వివాదంతో ఓ విద్యార్థి తనతో తెచ్చుకున్న బ్లేడుతో తోటి విద్యార్థులపై విచక్షణ రహితంగా దాడి చేశాడు. ఈ ఘటనలో ఒక విద్యార్థికి తీవ్రంగా గాయాలు కావడంతో ప్రధానోపాధ్యాయులు బాల కేశవులు గాయపడిన విద్యార్థులను ఆసుపత్రికి తరలించారు. మరో ఇద్దరు విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన విద్యార్థికి ఆరు కుట్లు వేశారు. ఈ ఘటనపై ప్రధానోపాధ్యాయులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన ప్రాంతాన్ని చేరుకొని దాడికి పాల్పడ్డ విద్యార్థిని స్టేషన్ కు తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

స్టడీ మెటీరియల్ అందజేసిన ఆర్టీసీ డిపో మేనేజర్

విశాలాంధ్ర- కావలి రూరల్ : మెడికల్ ఎంట్రన్స్ (నీట్)కు సిద్ధమయ్యే విద్యార్థుల కొరకు ఏపియస్ ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు జవహర్ భారతి జూనియర్ కళాశాలలో చదివే పేద విద్యార్థుల కొరకు దాదాపు 25 వేల రూపాయలు విలువచేసే మెడికల్ ఎంట్రన్స్ స్టడీ మెటీరియల్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద బలహీన వర్గాలకు చెందిన తాను కావలి తథాగతుడు, డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి స్థాపించిన విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాల మరియు జవహర్ భారతి జూనియర్ కళాశాలలలో చదివి, తదుపరి ఆటోమొబైల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి ఆర్టీసీలో అధికారిగా కొనసాగుతున్నాని అన్నారు. తనకు విద్యాభిక్ష పెట్టిన విశ్వోదయ విద్యాసంస్థల చదివే పేద విద్యార్థులకు తన వంతుసాయం అందిస్తున్నానని అన్నారు. ప్రిన్సిపాల్ యం శామ్యూల్ రాజ్ మాట్లాడుతూ గత సంవత్సరం కూడా ఆర్టీసీ డియం శ్రీనివాసులు పేద విద్యార్థుల కొరకు కళాశాలకు పుస్తకాలు అందజేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రగ్స్ వినియోగంతో అనర్థాలు

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: నెల్లూరు నగరం వెంకటేశ్వరపురం ప్రభుత్వం ఐటీఐ కళాశాలలో బుధవారం నెహ్రూ యువ కేంద్ర ఆద్వర్యంలో డ్రగ్స్ వినియోగం అనర్థాలు పై అవగాహన కార్యక్రమం చేపట్టారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంతపేట ఇన్స్పెక్టర్ దశరథ రామారావు , సరోదయ రిటైర్డ్ ప్రిన్సిపాల్ నిర్మల్ కుమార్ , నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి మహేంద్ర రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు... ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నిర్మల్ కుమార్ మాట్లాడుతూ నేటి సమాజంలో మత్తు పదార్థాలు ఎక్కువగా వాడుతున్న వ్యక్తిలో యువత ఉండటం చాలా బాధాకరం అని వాటికి వ్యసనం అయినవారు ఎటువంటి పనులు చేయలేరు అని, ఆరోగ్యానికి కూడా చాలా ప్రమాదం అని వాటిని అరికట్టాలి అని అన్నారు. అంతరం మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ యువత డ్రగ్స్ పై అవగాహన కలిగి ఉండాలి అని సమాజంలో ప్రతి ఒక్కరికి యువత ద్వారా వాటిని ఉపయోగిస్తే వచ్చే ఆరోగ్య సమస్యలు పై అవగాహన కల్పించాలని అని, కేంద్ర ప్రభుత్వం యువత పై అనేక విధాలుగా చదువు కోసం ఉపాధి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది అని వాటిని ఉపయోగించుకొని మంచి మార్గం లో నడుచుకోవాలని అన్నారు.. అంతరం ఇన్స్పెక్టర్ దశరథ రామ రావు మాట్లాడుతూ వెంకటేశ్వరపురం చుట్టూ ప్రక్కల ప్రాంతాలలో బయట వ్యక్తులు విద్యార్థులకు డ్రగ్స్ అలవాటు చేయటానికి ప్రయత్నిస్తుంటారు అని వాటి నుండి జాగ్రత్తగా ఉండాలని , డ్రగ్స్ వినియోగించిన, విక్రయించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.. డ్రగ్స్ కేసులో పోలీసులు పట్టుబడిన వారికి 10 నుంచి 20 సంవత్సరాలు జైలు శిక్షలు ఉంటాయి అని , డ్రగ్స్ అమ్మేవారు కొనేవారు మీ చుట్టుపక్కల ఉంటే 110 కి సమాచారం ఇవ్వగలరు అని అన్నారు.. ఈ కార్యక్రమంలో శరవణ, కవిత పాల్గొన్నారు..

నిందితుని రిమాండ్ కు తరలింపు

విశాలాంధ్ర- కావలి రూరల్ :కావలి మండలం ముసునూరు గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల స్కూలు నందు తేదీ 08.02.2025న అర్ధరాత్రి బాలికల రూములో కి వెళ్లి విద్యార్థిని కొట్టిన ముద్దాయిని కావలి రూరల్ అయిన రాజేశ్వర రావు అరెస్టు చేసి ఈ రోజు కావలి వారి ఎదుట హాజరు పరచగా జడ్జి సదరు ముద్దాయిని నెల్లూరు సెంట్రల్ జైలుకు రిమాండ్ నిమిత్తం పంపినారు.

శ్రీనిధి బకాయిలు వసూలు చేయండి

విశాలాంధ్ర- ముత్తుకూరు: వెలుగు కార్యాలయ సిబ్బంది పొదుపు సభ్యులకు ఇచ్చిన శ్రీనిధి రుణాల బకాయిలను త్వరితగతిని వసూలు చేయాలని శ్రీనిధి డీజీఎం నాగేశ్వరరావు ఆదేశించారు. బుధవారం మండల వెలుగు కార్యాలయంలో ఆయన సిసి,వి ఓ ఏ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు శ్రీనిధి ద్వారా మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో శ్రీనిధి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే బ్యాంకులు కూడా రుణాలు ఇస్తున్నాయన్నారు. అలాగే తమ అవసరాలకు ప్రైవేట్ వ్యక్తులు వద్ద రుణాలు తీసుకుని వాటిని అధిక వడ్డీలతో తిరిగి చెల్లించాల్సిన పరిస్థితి రావడంతో ప్రైవేట్ వ్యక్తులు రుణం ఇచ్చిన వారిపై దౌర్జన్యాలు చేయడం, ఆస్తులను స్వాధీనం చేసుకోవడం జరుగుతూ ఉండేది అన్నారు. ఇలాంటి పరిస్థితి రాకూడదన్న ఉద్దేశంతోనే ప్రభుత్వాలు పొదుపు మహిళలకు శ్రీనిధి ద్వారా రుణాలను ఇస్తున్నాయన్నారు. అయితే శ్రీనిధిలో రుణాలు పొందిన వారు తమ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచు కోవాల్సి ఉందన్నారు. అయితే పొదుపు గ్రూపులలో అలా జరగడం లేదని శ్రీనిధి ద్వారా వచ్చిన మొత్తాన్ని గ్రూప్ సభ్యులు సమానంగా పంచుకోవడం వల్ల ఆర్థికంగా ఒక్కరు కూడా ఎదగలేకపోతున్నారన్నారు. అలా చేయడం సరి కాదని అలాగే రుణాలు తీసుకున్న వారు తిరిగి తక్షణం చెల్లించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే మూడు నెలలు పైబడిన బకాయిలు కొన్ని గ్రూపుల్లో ఉన్నాయని వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించి తక్షణం మొండిబకాయలన్నిటిని వెలుగు సిబ్బంది వసూలు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఏపి సంఘం పరిధిలో ఎంత మొత్తం శ్రీనిధి మొండిబకాయలు ఉన్నాయో సంఘ లీడర్ల ద్వారా ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం కామాక్షయ, కృష్ణాజిల్లా ఏజీఎం శశి కుమార్, శ్రీనిధి మేనేజర్ వెంకటేశ్వరమ్మ, ఏపిఎం.నిర్మల, సంఘమిత్ర అధ్యక్షురాలు నాగమణి, అకౌంటెంట్ పద్మావతి, సీసీలు, వివోఏలు పాల్గొన్నారు.

14న నెల్లూరులో కిసాన్ మేళా

వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ సుమతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయం, రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్తంగా ఈనెల 14న నెల్లూరులోని ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం వ్యవసాయ పరిశోధనా స్థానంలో కిసాన్ మేళాను నిర్వహించనున్నట్లు తిరుపతి వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ సుమతి తెలిపారు. బుధవారం వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఆధునిక సాంకేతికత లాభసాటి వ్యవసాయం అనే ప్రధాన అంశంతో రైతులకు వ్యవసాయ విజ్ఞానాన్ని అందించడమే లక్ష్యంగా నెల్లూరు నగరంలోని వ్యవసాయ పరిశోధన స్థానంలో కిసాన్ మేళాను ఏర్పాటు చేసినట్లు ఆమె చెప్పారు. ఈ కిసాన్ మేళాలో ఆధునిక వ్యవసాయ పరిజ్ఞానంపై రైతులకు అవగాహన కల్పించేందుకు 60 స్టాళ్లతో వ్యవసాయ ప్రదర్శన ఉంటుందని ఆమె చెప్పారు. అలాగే వివిధ వ్యవసాయ పంటలైన వరి, అపరాలు, వేరుశనగ, నూనె గింజలు, పత్తి, చిరుధాన్యాలకు సంబంధించిన ప్రధాన శాస్త్రవేత్తలు ఆ పంటలలో చేపట్టవలసిన వివిధ ఆధునిక వ్యవసాయ యాజమాన్య పద్ధతులనురైతులకు వివరిస్తారన్నారు. వ్యవసాయ, ఉద్యానవన, ఆక్వా, మత్స్య రంగాలకు సంబంధించిన శాస్త్రవేత్తలు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు ఈ కిసాన్ మేళాలో పాల్గొంటారని ఆమె చెప్పారు. అన్నదాతలందరూ ఈ కిసాన్ మేళాలో పాల్గొని వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక విజ్ఞానం అందిపుచ్చుకుని ఈ కిసాన్ మేళా ను విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో నెల్లూరు జిల్లాకు చెందిన పలువురు వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

దాతృత్వం చాటుకుంటున్న అళహరి రామక్రిష్ణ

విశాలాంధ్ర – కావలి: కావలి పట్టణం కచ్చేరి మిట్ట నివాసులు మరియు సంయుక్త సేవా సంస్థ సభ్యులైనటువంటి అళహరి. రామకృష్ణ వారి మామయ్య కీ శే గోదావరి. బాబూరావు జ్ఞాపకార్థంగా సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు అన్నదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ తమ యొక్క సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులకు అన్నదానం చేసిన దాత అళహరి. రామకృష్ణ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. అళహరి రామక్రిష్ణ గత 5 సంవత్సరాల నుంచి సంయుక్త సేవా సంస్థ ద్వారా పేదలకు సేవలందిస్తూ ఉన్నారని తెలిపారు.ఎంతో మంది పేదలకు అన్నదానం, నిత్యావసర వస్తువులు వితరణ చేశారు. సంయుక్త సేవా సంస్థ ద్వారా నిర్వహించినటువంటి స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులకు ఆర్థిక సహాయం చేసి విద్యార్థులకు అండగా నిలిచారని అన్నారు. కరోనా సమయంలో ఆయన సంస్థ ద్వారా చేసిన సేవలు అమోఘం అనిర్వచనీయం అని తెలిపారు. దానిలో భాగంగానే నేడు పేద విద్యార్థులకు అన్నదానం చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా వారి మామయ్య . కీ శే గోదావరి. బాబూరావు పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు

జేఈఈ మెయిన్స్‌లో

మొదటి స్థానంలో పట్టణ విద్యార్థిని

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: మంగళవారం విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో 99.49 పర్సంటైల్ తో కందుకూరు పట్టణ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన నక్షత్ర అకాడమీ విద్యార్థిని స్పందనకందుకూరు మంగళవారం విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో కందుకూరు నక్షత్ర అకాడమీ విద్యార్థినీ,విద్యార్థులు జాతీయస్థాయిలో ఉత్తమ పర్సంటైల్స్ సాధించారు. స్పందన 99.49,ఇందు 94.08 అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.వీరుగాక మరికొందరు విద్యార్థులు సత్తా చాటారు. ఈ సందర్భంగా అద్భుతమైన ఫలితాలు సాధించిన విద్యార్థినీ,విద్యార్థులను తల్లిదండ్రులను,అధ్యాపక సిబ్బంది ని నక్షత్ర అకాడమీ యాజమాన్యం శ్రీనివాస్, శివ సాయి స్కూల్ అధినేత శివరామయ్య తదితరులు ప్రత్యేకంగా అభినందించారు. నక్షత్ర అకాడమీ విద్యార్థిని స్పందన 99.49 పర్సంటైల్ సాధించి కందుకూరు పట్టణంలో మొదటి స్థానంలో నిలవడం లో నక్షత్ర అంటేనే ర్యాంకుల పంట అని మరోసారి నిరూపించిన తమ అకాడమీ సామర్థ్యాన్ని నిరూపించిందని నక్షత్ర అకాడమీ యాజమాన్యం శ్రీనివాస్ పేర్కొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన అడిషనల్ డీఎంహెచ్ఓ

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం రోజు నెల్లూరు జిల్లా అడిషనల్ డీఎంహెచ్ఓ ఖాదరవల్లి ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఆరోగ్య కేంద్రంలోని రోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం హాస్పిటల్ లోని స్థితి గతులను వార్డులును పరిశీలించి, అనంతరం రికార్డులను తనిఖీ చేశారు ఆయన మాట్లాడుతూ కలువాయి పీహెచ్సీ సేవలు బాగున్నాయని అని మిగిలి పోయిన సేవలను ప్రారంభించే దిశగా తొందరలో ఆ కార్యక్రమాలను చేపట్టినట్టు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్ కుమారి డాక్టర్ విజయలక్ష్మి ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

చర్చి నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు మండలం మోపాడు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రార్థనా మందిరానికి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు నాయకుడు రెబ్బవరపు మాల్యాద్రి కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా చర్చి నిర్వాహకులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.. ఈ సందర్భంగా చర్చి నిర్మాణానికి లక్ష రూపాయలు అందజేసిన రెబ్బవరపు మాల్యాద్రి ని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు రావుల రవి మరియు ఇతర నేతలు పాల్గొన్నారు..

డాక్యుమెంట్ పోయినది

నా తండ్రిగారైన వైరింగం సాగర్ గారు తేది 25.06.82 దిన కావలి బిట్-1, సర్వాయిపాలెం గ్రామ సర్వే నెం. 228లో గల 2-04.5 మాగాణి భూమిని కొను గోలు చేసి కాపిని సర్వాయిపాలెం గ్రామంలో దాక్యుమెంటు నెం. 821/1982రుగా రిజిస్ట్రేషన్ జరిపించినారు. సదరు దాక్యుమెంటును జిరాక్స్ కాపీలకుగాను గత రెండు రోజుల క్రితం నేను కావలి టౌన్ ఒంగోలు బస్టాండ్ సెంటర్‌కు పోవు చున్న సమయంలో సదరు ఒరిజినల్ దాక్యుమెంట్ ఎక్కడో పడిపోయినది.కావున సదరు దాక్యుమెంట్ ఎవరికైనా దొరికినచో క్రింద తెలుపబడిన వారికి తెలియజేయవల సిందిగా ప్రార్థిస్తున్నాము. ఇట్లు

తమ విధేయుడు

వి. శ్రీవల్లభ,
9959093448

ఈ మద్యం షాపు మాకొద్దు -మహిళల ఆందోళన

విశాలాంధ్ర-జలదంకి: మద్యం షాపు మాకొద్దు అంటూ జలదంకి మండలం కోదండరాంపురం గ్రామ మహిళలు నిరసన కార్యక్రమం చేపట్టిన సంఘటన బుధవారం జరిగింది. 14వ మైలు సెంటర్ నుంచి కోదండ రామపురం గ్రామ సమీపంలో ఆర్ అండ్ బి రోడ్డుకు ఆనుకొని ఇటీవల మద్యం షాపు కొరకు రేకుల షెడ్డు నిర్మాణం చేస్తున్న క్రమంలో గ్రామ మహిళలు మద్యం షాపు వద్దంటూ అప్పుడే నిరసన చేపట్టారు. ఈ విషయంపై పొలం యజమానికి, మహిళలకు వాగ్వివాదం జరుగగా వివాదం జలదంకి పోలీస్ స్టేషన్ వరకు వచ్చింది. ఇక్కడ మద్యం షాపు ఏర్పాటు చేస్తే దాదాపు 10 గ్రామాల ప్రజలు ఇటుగా వెళ్తుంటారని, మద్యం మత్తులో దుస్సంఘటనలు జరుగుతాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై జలదంకి తహసిల్దార్, కావలి ఆర్డిఓ కార్యాలయాలతో పాటు, ఉదయగిరి ఎమ్మెల్యేకి మద్యం షాపు వద్దంటూ గ్రామస్తులు అర్జీలను అందజేశారు. ఇటీవల ఆ మద్యం షాపు ప్రారంభించి, స్టాకు తీసుకొచ్చి, మద్యం అమ్మకాలు ప్రారంభించడంతో మహిళలంతా ఒకసారిగా బుధవారం మద్యం దుకాణం వద్దకు వచ్చి నిరసన తెలిపారు. జలదంకి ఎస్సై లతీఫున్నిసా, ఎక్సైజ్ అధికారులు హుటాహుటిన షాప్ వద్దకు వెళ్లి, పరిస్థితిని చక్కదిద్దారు. మద్యం షాపు విషయంపై గ్రామంలో ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి, ప్రజల అభీష్టం మేరకు చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ హామీ ఇవ్వడంతో మహిళలు వెనుదిరిగారు.

తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే కాకర్ల

విశాలాంధ్ర-కొండాపురం: కొండాపురంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ బుధవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసిల్దార్ కోర్టు పనిమీద కోర్టుకు వెళ్లగా డిప్యూటీ తహసిల్దార్ డిక్టేషన్ పై రామాయపట్నం పోర్టుకు వెళ్లారు. ఆర్ ఐ కన్ను ఆపరేషన్ నిమిత్తం సెలవు లో ఉండగా, సీనియర్ అసిస్టెంట్, మరియు కొంతమంది వీఆర్వోలు మాత్రమే కార్యాలయంలో ఉన్నారు. దీంతో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అసహనం వ్యక్తం చేశారు. వివిధ సమస్యల పరిష్కారం, సర్టిఫికెట్ల నిమిత్తం వారి పనులు మానుకొని కార్యాలయానికి వస్తే వారికి ప్రాధాన్యత కలిగిన అధికారులు అందుబాటులో లేకపోతే వారి సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని, అక్కడ ఉన్న రెవెన్యూ సిబ్బందిని ప్రశ్నించారు. కార్యాలయానికి వచ్చిన అర్జీదారులను గౌరవించి వారి పనులు జరిగేలా చూడాలన్నారు, లేదంటే వారికి సరైన సమాధానం చెప్పి ఇన్ని రోజుల లోపల పరిష్కారం అవుతుందని చెప్పి ఆ తేదీకి పరిష్కరించాలన్నారు. పరిష్కారం కానీ సమస్యలను, అవి ఎందువల్ల కావు వివరంగా తెలియపరచాలన్నారు. వైసీపీ నాయకుల, పెత్తనాలను అరికట్టాలన్నారు. దొడ్డి దారిన ఇంకా వారు అక్రమాలకు పాల్పడుతున్నారని, వారికి సహకరించిన అధికారులను ఉపేక్షించేది లేదని తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ కార్యాలయానికి సంబంధించిన సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. 19 మంది వీఆర్వోలు ఉండవలసి ఉండగా, పదిమంది మాత్రమే ఉన్నారని, పబ్లిక్ టాయిలెట్స్, పహరీ లేదని, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సిబ్బంది భర్తని త్వరలోనే పరిష్కరిస్తానని, పహరి, టాయిలెట్స్, ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. అవకతవకలు లేకుండా రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, మీరు పరిష్కారం చేయనందునే, అర్జీలు నేరుగా నా దగ్గరకు వస్తున్నాయని, అలా జరగకుండా సమస్యలు పరిష్కారం చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు దామ మహేశ్వరరావు, టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ మెంబర్ తాటికొండ అనూష మాజీ మండల ఉపాధ్యక్షులు చంద్రబాబు నాయుడు మండల తెలుగు యువత అధ్యక్షుడు దాసరి అశోక్ సర్పంచ్ మాజీ మండల కన్వీనర్ హరిబాబు ఉన్నారు.

లక్ష్మీనరసింహ స్వామి వారికి బంగారు నగలు అందజేత

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రం నందు శ్రీవార్లకు అలంకరణ నిమిత్తం ప్రొద్దుటూరు వాస్తవ్యులు మెరువా నర సింహమూర్తి జ్ఞాపకార్థం కుమారుడు మెరువ ప్రవీణ్ కుమార్ ధర్మపత్ని మధురిమ, యశస్వి మరియు మన్విత్‌లు సుమారు 69 గ్రాముల రాళ్లతో పొదిగిన బంగారు హారంను ఉపకమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి పొరెడ్డి శ్రీనివాసులరెడ్డి మరియు ఆలయ ప్రధానార్చకులు వారికి అందజేయడం జరిగింది.

పాఠశాల అభివృద్ధికి ఎస్‌బిఐ సాయం

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: నెల్లూరు రంగనాయ కుల పేట లోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి ఎస్‌బిఐ సాయం అందించింది. బుధవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ పాఠశాల అభివృద్ధికి రూ.5.87లక్షల చెక్ పాఠశాల హెచ్ఎం కల్పనా దేవి కి అందజేశారు. రేకుల షెడ్ నిర్మాణంతో పాటు ఐదు కంప్యూటర్లు, ప్రింటర్, టేబుళ్లు, ఫ్యాన్లు, కుర్చీలు, విద్యుత్ ఘంట అందజేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ కార్పొరేట్ సామాజిక బాధ్యత లో భాగంగా విద్యా సామగ్రి అందజేసి నట్లు తెలిపారు. కార్యక్రమంలో నెల్లూరు ఎస్ బి ఐ రీజినల్ మేనేజర్ శ్రీనివాస్ రావు, చీఫ్ మేనేజర్ శేషగిరి, సురేష్, హెచ్ ఆర్ లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

మరొకరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర -మర్రిపాడు: రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెంది, మరొకరికి తీవ్ర గాయాలు పాలయ్యిన సంఘటన మండల కేంద్రం లోని నెల్లూరు ముంబై జాతీయ రహదారి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం సమీపంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాలు మేరకు సన్నువారిపల్లికి చెందిన సానా శివ నవీన్(16)అనే యువకుడు మర్రిపాడులో కూరగాయల వ్యాపారి కర్నాటి సుబ్బారెడ్డి దగ్గర పనిచేస్తుండేవాడు. మంగళవారం రాత్రి కూరగాయల చెత్తను దూరంగా వేసేందుకు బైక్ పై వ్యాపారి, యువకుడు కలిసి వెళ్లారు. ఈ క్రమంలో బైక్ పై తిరిగి వస్తున్న వారిని బద్వేల్ వైపు నుండి వస్తున్న కారు వేగంగా బైక్ ను ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో శివ నవీన్ అక్కడికక్కడే మృతి చెందగా, కూరగాయలవ్యాపారి సుబ్బారెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే సుబ్బారెడ్డిని 108వాహనంలో ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న మర్రిపాడు ఎస్ఐ శ్రీనివాసరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం ఆత్మకూరు జిల్లా ఆసుపత్రికి తరలించి,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పిఎం సూర్య ఘర్‌కోసం దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర–ముత్తుకూరు: ప్రతి ఇంటికి ప్రధానమంత్రి సూర్యగ్రహ పథకం కింద సబ్సిడీపై సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ డిఈ రాము తెలిపారు . బుధవారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో వివోఏలతో సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పనిచేసే వెలుగు సిబ్బంది స్థానికంగా ఉన్న ప్రజలలో ప్రతి ఇంటికి ప్రధానమంత్రి సూర్యగర్ పథకంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పథకం కింద లబ్ధి పొందే లబ్ధిదారులు తమ యొక్క విద్యుత్ బిల్లును, ఆధార్ కార్డును, ఫోన్ నెంబర్ను తమ శాఖకు చెందిన వారికి ఇస్తే వారు దానిని ఆన్లైన్ చేస్తారని వెంటనే అప్లికేషన్ కూడా వస్తుందని దానిని తీసుకొని వెళ్లి 2 కిలో వాట్లకు పైబడినవారు బ్యాంకుకు వెళ్లి ఆ దరఖాస్తు ని ఇచ్చి బ్యాంకు నుండి రుణం పొంది ప్రక్రియ ప్రారంభించాల్సి ఉంటుందన్నారు. అలాగే బ్యాంకు రుణం వద్దు అనుకున్నవారు దరఖాస్తు చేసిన తర్వాత సబ్సిడీ అమౌంట్ పడుతుందని, వెంటనే మిగిలిన మొత్తాన్ని అమర్చిన కంపెనీ యాజమాన్యం చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సిఆర్ ఎనర్జీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి. సతీష్, వెలుగు ఏపిఎం నిర్మల తదితరులు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

విశాలాంధ్ర–వరికుంటపాడు: కర్రల లోడుతో నెల్లూరు వైపు వెళుతున్న లారీ కనిగిరి వైపు వెళుతున్న కారు మండలం లోని జాతీయ రహదారి తిమ్మారెడ్డి పల్లి (భోగ్యం వారి పల్లి) వద్ద గల బ్రిడ్జిపై ఢీ కొనడం జరిగింది. కారు ముందు భాగం డామేజ్ అయినది. కనురెప్ప పాటు లో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.

పెళ్లి కుమార్తెను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర– కొండాపు రం:: మండలంలోని ఆదిమూర్తి పురం గ్రామానికి చెందిన చిమ్మిలి రాఘవయ్య లక్ష్మీ దేవమ్మ కనిష్ట పుత్రిక రమ్య నలుగు కార్యక్రమంలో ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ పాల్గొని పెళ్లి కుమార్తె రమ్యను అక్షింతలు వేసి ఆశీర్వదిం చారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఉపాధ్యక్షుడు చంద్రబాబు నాయుడు మాజీ మండల తెలుగు యువత అధ్యక్షుడు జాగర్లమూడి శ్రీనివాసులు బంధుమిత్రులు ఉన్నారు.

నీటి వనరుల గణన చేయండి

విశాలాంధ్ర–ముత్తుకూరు: మండలంలోని గ్రామ రెవెన్యూ అధికారులు ఆయా గ్రామాలలో ఉన్న నీటి వనరులను గణన చేయాల్సి ఉంటుందని మండల స్టాటికల్ ఆఫీసర్ వాసుదేవరావు తెలిపారు. గ్రామాల్లోని ఉన్న చెరువులు, బోర్లు, కుంటలు, చెరువులు వంటి జలాశయాలను ఆ బోర్ల వద్దకే వెళ్లి అక్కడ నుంచే జియో టాకింగ్ విధానంలో ఫోన్లో రికార్డు చేయాల్సి ఉంటుందన్నారు. వీఆర్వోలే చేయాలని ఆయన సూచించారు. అలాగే ఒక గ్రామానికి ఇద్దరు వీఆర్వోలు ఉంటే ఒక్కరి తంబు మాత్రమే తీసుకోవడం జరుగుతుందని ఆ ఒక్కరే చేయాల్సి ఉంటుందన్నారు. అందు కోసం ప్రత్యేకంగా పాస్వర్డ్ కూడా ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. తప్పనిసరిగా ప్రతి ఒక్కరు ఆయా జల వనరుల వద్దకు వెళ్లి పరిశీలించి నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. అందుకోసం వాట్సాప్ ద్వారా లింకు కూడా పంపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి తాసిల్దార్ శ్రీనివాసులు,డిప్యూటీతాసిల్దార్ ప్రదీప్, వీఆర్వోలు పాల్గొన్నారు.

జాతీయ సైన్స్ దినోత్సవ సన్నాహ సమావేశం

విశాలాంధ్ర -కావలి: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కావలి పట్టణం లోని రవి నర్సింగ్ హోమ్ నందు కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక విస్తృత కార్యవర్గ సమావేశం నిర్వహిం చారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ పి. శివప్రసాద్ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ఆశయాలు చిన్నప్పటి నుంచి తనకు ఎంతో ఇష్టమని, అందుకని ఈనెల 28వ తేది జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరుగబోవు సైన్స్ సంబరాలలో తన వంతు సాయంగా పోటీల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులు అందజేస్తామన్నారు. ఈ జాతీయ సైన్స్ దినోత్సవ సన్నాహ సమావేశంలో జాతీయ సైన్స్ దినోత్సవమునకు సంబంధించి నటువంటి భవిష్యత్తు కార్యాచరణ గురించి, సైన్స్ పోటీల తేదీల ఖరారు గురించి, నిధుల సమీకరణ గురించి, కార్యక్రమాల పని విభజన గురించి చర్చించి తీర్మానించడం మైనదని అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు తెలియజేశారు. అదేవిధంగా ప్రోత్సాహ బహుమతుల ప్రదాత డాక్టర్ పి. శివ ప్రసాద్ కి జనవిజ్ఞాన వేదిక తరపున ధన్యవాదాలు తెలియజేసినారు. ఈ సమావేశంలో కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ. రవికుమార్ అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు, కార్యదర్శి గాదిరెడ్డి. హరనాథ్, కోశాధికారి టి. సుబ్బరామశర్మ, జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు ఆకుల. రమణయ్య, ఉపాధ్యక్షులు కె. హరినారపురెడ్డి, శ్రీకర్ల. వెంకయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు జి. కళ్యాణి, సహాయ కార్యదర్శి సి.శారద, కె.జాన్, గాదిరెడ్డి. మురళీకృష్ణ, బండికోటి. చలపతిరావు, గుణదల. శివయ్య, కార్యవర్గ సభ్యులు పి.వి.న్.సుధాకర్‌రావు, వి.మల్లికార్జున రావు, డాక్టర్ పి. శివప్రసాద్, మండవ. వెంకట రమణయ్య, దామిశెట్టి. సురేంద్రనాథ్, జె.వి.వి. శ్రేయోభిలాషి కొలా మాధవరావు, పాల్గొన్నారు.

జిల్లా స్థాయి చెస్ పోటీల్లో రాపూరు విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-రాపూరు : ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయిలో జరిగిన చెస్ పోటీలో రాపూరు స్థానికులు నాగార్జునసాగర్ జెంకోలో ఏఈగా పనిచేస్తున్న ఏటూరు గౌతం రెడ్డి కుమార్తె కార్తీక యశ్విని అండర్ 7 విభాగంలో ప్రథమ స్థానం, కుమారుడు హిమాన్స్ రెడ్డి అండర్ 11 బాలుర విభాగంలో ద్వితీయ బహుమతి సాధించారు వారిని తెలంగాణ రాష్ట్ర జెంకో సిఈ మంగేష్ కుమార్ మరియు ఎస్ఈ రఘురామ ఘనంగా సత్కరిస్తూ భవిష్యత్‌లో మరెన్ని ఉన్నత శిఖరాలని చేరుకోవాలని ఆశీర్వదించారు.

మత్స్య, పశుసంవర్ధక పాడి పరిశ్రమశాఖ సంప్రదింపుల కమిటీ సభ్యునిగా బీద

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్ ని కేంద్ర మత్స్య, పశుసంవర్ధక పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యునిగా భారత ప్రభుత్వం నామినేట్ చేశారు. ఈ సందర్భంగాబీద మస్తాన్ రావు యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యునిగా నామినేట్ చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, మంత్రినారా లోకేష్ కి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధనకర్ కి కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తున్న కాక మత్స్యకారుల అభ్యున్నతికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

వీఎస్‌యూలో నూతన అంబులెన్స్ ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: విక్రమసింహపురి విశ్వవిద్యాలయం విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది కోసం అత్యవసర వైద్య సేవలను మెరుగుపరిచే దిశగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల ద్వారా విశ్వవిద్యాలయానికి నూతన అంబులెన్స్‌ను అందజేసింది. ఈ అంబులెన్స్‌ను విశ్వవిద్యాలయ ప్రాంగణంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్యఎస్. విజయభాస్కర రావు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ ఏ. రాజశేఖరం సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి మాట్లాడుతూ విద్యార్థులు, సిబ్బంది ఆరోగ్య భద్రత కోసం ఈ అంబులెన్స్ ఎంతో అవసరం. అత్యవసర సమయాల్లో తక్షణ వైద్య సహాయం అందించేందుకు ఇది కీలక భూమిక పోషిస్తుంది. ఈ సహాయాన్ని అందించిన యూనియన్ బ్యాంక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్హెడ్ ఏరాజశేఖరం మాట్లాడుతూ సమాజ సేవలో భాగంగా మేము ఎల్లప్పుడూ విద్యా సంస్థల అభివృద్ధికి సహాయ పడతాము. ఈ అంబులెన్స్ విశ్వవిద్యాలయానికి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత, విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై .విజయ, పోస్ట్ గ్రాడ్యుయేట్ సెంటర్, కావలి ప్రిన్సిపాల్ ఆచార్య టి.వీరారెడ్డి, డాక్టర్ సిఎస్.సాయి ప్రసాద్ రెడ్డి, డిప్యూటీ రిజిస్ట్రార్, బ్రాంచ్ మేనేజర్ ఆర్. రామ్మోహన్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు, బ్యాంక్ అధికారులు హాజరయ్యారు.

ఈఈ మెయిన్స్ లో విశ్వసాయి విజయాలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జేఈఈ మెయిన్స్ ఫలితాలలో విశ్వసాయి జూనియర్ కాలేజ్ కి చెందిన 60మందివిద్యార్థులు జాతీయస్థాయిలో మంచి మార్కులు సాధించాలని వీరిలో సిహెచ్ సాయి రూపేష్ 98.66 శాతం మార్కులను సాధించాలని మరో 10 మంది విద్యార్థులు90 శాతం కంటే అధికంగా మార్కులు సాధించాలని 45 మంది విద్యార్థులు 80% కంటే ఎక్కువ మార్కులు సాధించాలని అందుకు మా కాలేజీ విద్యార్థుల నిరంతర కృషి అధ్యాపకుల పర్యవేక్షణలో ఈ విజయం సాధించడం జరిగిందని విశ్వ సాయి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థులకు అధ్యాపకులకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు విశ్వ సాయి విద్యాసంస్థల వైస్ చైర్మన్ కృష్ణమోహన్ మాట్లాడుతూ ఈ ఫలితాల స్ఫూర్తికి విశ్వసాయి ఒక ప్రత్యేకంగా ఐదు స్టెప్పుల ప్రణాళికలు రూపొందించడం జరిగిందని తద్వారా విద్యార్థులు అధ్యాపకులు యొక్క సమిష్టి కృషితోనే ఈ విజయం సాధించడం జరిగిందని అన్నారు. ఈ విజయం మా విద్యాసంస్థలకు మరింత బాధ్యత పెంచిందని భవిష్యత్తులో కూడా ఇంతకంటే మరింత అత్యున్నత వంటి ర్యాంకులు సాధించేందుకు మా సంస్థ నిరంతరంకృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతుల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు

ఆటో డ్రైవర్లు ధ్రువీకరణ పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపిన ఆర్టీవో

విశాలాంధ్ర - ఉలవపాడు : 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా బుధవారం మండల కేంద్రమైన ఉలవపాడు లో ట్రక్ ఆటో ఆటో యూనియన్ మరియు ఆటో డ్రైవర్ సోదరులకు రహదారి భద్రతపై అవగాహన సదస్సును కార్యక్రమాన్ని ఉలవపాడు గ్రామంలోని మండల ట్రక్ ఆటో వర్కర్ యూనియన్ కార్యాలయం వద్ద కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి .టీవీఎన్ లక్ష్మీ. ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె ఆటో కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క డ్రైవర్ సోదరులు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అదేవిధంగా ఆటోలో పరిమితికి మించి ప్రజలను తీసుకొని వెళ్లవద్దని, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, ఆటో నడుపు వారు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకొని ఉండవలెనని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్. చెన్నూరి రాంబాబు. మాట్లాడుతూ మద్యం సేవించి వాహనములు నడుపరాదని, ఆటో నడుపునప్పుడు తప్పనిసరిగా ఆటో యొక్క ధ్రువపత్రాలను ఫిట్నెస్ మరియు పర్మిట్ చెల్లుబాటు లో ఉండే విధంగా ఎప్పటికప్పుడు చూసుకోవాలని తెలియజేశారు ఆటో సోదరులకి డ్రైవింగ్ లైసెన్స్. వాహనం లకు సంబంధించిన ఏ సమస్య ఉన్నా నేరుగా కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయానికి వచ్చి సంప్రదించి వాహనంకు సంబంధించిన పని చేయించుకోవచ్చని. ఆయన ఆటో కార్మికులకు తెలియజేశారు అనంతరం ఉలవపాడు మండల ట్రక్ ఆటో యూనియన్ కార్మికులు. కందుకూరు ప్రాంతీయ. రవాణా శాఖ అధికారి . టీవీఎన్ లక్ష్మికి. కందుకూరు ప్రాంతీయ మోటార్ వాహనంలో తనిఖీ అధికారి.చెన్నూరి రాంబాబుకు. శాలువాతో సన్మానించి సీల్డ్ ఫోటోను అందజేశారు ఈ కార్యక్రమంలో మండలంలోని. ట్రక్ ఆటో యూనియన్ కార్మికులు. ఆటో

సర్వేపల్లిలో పరిశ్రమలు రావడానికి భయపడుతున్నాయి: కాకాణి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : టిడిపి, పచ్చ మీడియా ప్రచారం చేస్తున్న అబద్ధపు కథనాల వల్ల వ్యక్తిత్వ హననం జరుగుతుందని మీడియా వాస్తవాలు తెలుసుకొని ప్రచురించాలని మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన మాజీ మంత్రి 2016లో సోమిరెడ్డి ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో రామదాసు కండ్రికలోని భూములను పేదల దగ్గర నుండి తక్కువకు కొనుగోలు చేసి, ప్రభుత్వం నుండి నష్ట పరిహారాన్ని కాజేయడానికి ప్రయత్నించారు. రైతుల నుండి ఖాళీ చెక్కులపై సంతకాలు తీసుకొని ప్రభుత్వం నుంచి వచ్చిన నష్టపరిహారాన్ని సోమిరెడ్డి జేబులో వేసుకున్నాడు. సోమిరెడ్డి లాంటి అవినీతిపరుడు పెట్టించే కేసులకు భయపడేది లేదుసోమిరెడ్డి అవినీతి,అక్రమాలపైప్రశ్నించడంలో తగ్గేదేలే అన్నా కాకాణి సర్వేపల్లిలో క్రిబ్కో పరిశ్రమ వెళ్లిపోవడానికి సోమిరెడ్డి అవినీతియేకారణం.సర్వేపల్లిలో పరిశ్రమల ద్వారా వచ్చే ఉపాధి కన్న, సోమిరెడ్డికి వచ్చే కమీషన్లపైనే దృష్టి.కమీషన్ల కోసం సోమిరెడ్డి పరిశ్రమలు రాకుండా అడ్డుకుంటున్నాడు.సర్వేపల్లిలో సోమిరెడ్డి ఇసుక, మట్టి, గ్రావెల్, మద్యం, ఉద్యోగ నియమకాలు ఏది విడిచిపెట్టకుండాసంపాదిస్తున్నాడు.జిల్లాలో ఉద్యోగుల బదిలీల్లో లక్షల రూపాయలు దండుకుంటున్న ఏకైక నాయకుడుసోమిరెడ్డిటీడీపీహయాం లోనే రామదాసుకండ్రిక భూముల్లో అవినీతి జరిగింది దాని మీద విచారణ జరిపే దమ్ముచంద్రబాబుకి కూడా లేదు.చిన్న పరిశ్రమల నుండి పెద్ద తరహా పరిశ్రమల వరకు సోమిరెడ్డికి కమీషన్లు ఇస్తే తప్ప, సర్వేపల్లిలో పరిశ్రమలు పెట్టేందుకు అవకాశం లేదు. రామదాసు కండ్రిక భూముల విలువ 238 కోట్లు అంటూ సోమిరెడ్డి, టిడిపి పచ్చ మీడియాలో చేస్తున్న ప్రచారంలో10శాతం భూములు కేటాయించిన కంపెనీకి చెల్లిస్తే, భూములు వెనుకకు ఇచ్చేందుకు ఆ కంపెనీ సిద్ధంగా ఉంది. సర్వేపల్లిలో సోమిరెడ్డి ఆగడాలతో పారిశ్రామిక ప్రగతికి నిరోధం ఏర్పడతంతో పాటు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఏర్పడుతుంది అని కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు.

వాలంటీర్లను అభినందించిన ఉపకులపతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఫిబ్రవరి 3 నుండి 10 వరకు సర్వాపురంలో నిర్వహించిన జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొన్న విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్. విజయ భాస్కర్ రావు అభినందించారు.విశ్వవిద్యాలయానికి చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఏడు రోజుల పాటు జరిగిన ఈ శిబిరంలో వివిధ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా, విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఛాంబర్‌లో జరిగిన ప్రత్యేక సమావేశంలో, ఉపకులపతి వాలంటీర్ల కృషిని ప్రశంసిస్తూ వారికి ప్రశంసాపత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ, జాతీయ సమైక్యత శిబిరాల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థులు దేశంలోని వివిధ రాష్ట్రాల సాంస్కృతిక వైవిధ్యాన్ని అర్థం చేసుకోవచ్చు. విశ్వవిద్యాలయ అధికారులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు జాతీయ సమైక్యత మరియు సామాజిక బాధ్యత పట్ల అవగాహన పెంచే గొప్ప అవకాశం. భవిష్యత్తులో మరిన్ని విద్యార్థులు ఇటువంటి శిబిరాల్లో పాల్గొనాలని, సమాజ అభివృద్ధిలో తమ పాత్రను బలోపేతంచేయాలనిఆకాంక్షిస్తున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఉదయ్ శంకర్ అల్లం, డాక్టర్ ఎం. హుస్సేన్,డాక్టర్ సిహెచ్ వెంకట్రాయులు పాల్గొన్నారు.

సోమశిల ప్రాజెక్టును సందర్శించిన కన్నయ్య నాయుడు

విశాలాంధ్ర - అనంతసాగరం : స్పీల్ వే రేడియంరోప్ గేట్లకు మెయింటెనెన్స్ లేకపోవడంతో దెబ్బతిన్నాయని బుధవారం సోమశిల ప్రాజెక్టు సందర్శన సందర్భంగా వచ్చిన రాష్ట్ర జలవనరుల శాఖ సాంకేతిక సలహాదారులు కన్నయ్య నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమశిల అతిథి గృహంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సోమశిలప్రాజెక్టు నెల్లూరుజిల్లా కి వరప్రసాదినని అని ప్రకాశం జిల్లా వరకు త్రాగునీరు, సాగునీరు అందజేస్తుందని అలాగే తమిళనాడు రాష్ట్రానికి కూడా తాగునీరు ఇస్తున్నామని ఆయన అన్నారు. 1984లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు పనులు ప్రారంభించారని తానే వర్కర్ తీసుకుని రెండు సీజన్లో పూర్తి చేశామని కాంక్రీట్ పనులు ప్రాజెక్టు అధికారుల ఆధ్వర్యంలోనే జరిగాయని ప్రాజెక్టు కాంక్రీటు చెక్కుచెదరలేదని ఆయన అన్నారు. అనంతరం సోమశిల గ్రామ మాజీ ఎంపీటీసీ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యోగు పెంచలయ్య, తెలుగుదేశం పార్టీ గ్రామ క్లస్టర్ ఇంచార్జ్ కొప్పాల నరసింహులు ప్రాజెక్టు పరిధిలోని రక్షణ కూడా ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సోమశిల ప్రాజెక్టు ఎస్ ఈ వెంకటరమణారెడ్డి, సోమశిల ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దశరథ రామిరెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్రప్రసాద్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.